# కాంగ్రెస్‌కు ఓట్లు అడిగే ధైర్యం లేదు

● కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి

కోస్గి, అక్టోబర్ 22 : కొడంగల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి ఓట్లు అడిగే ధైర్యం లేదని కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం కోస్గి మున్సిపల్ పరిధిలోని పోతిరెడ్డిపల్లి, గుండ్లపల్లి గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మట్లాడుతూ తొమ్మిదేండ్లుగా రేవంత్‌రెడ్డి ఎమ్మెల్యేగా నియోజకవర్గంలో చేసిందేమిలేదన్నారు. అందుకే ఆ పార్టీ నాయకులు దొంగల్లా రాత్రి వేళ గ్రామాల్లో తిరుగుతూ సర్పంచ్‌లకు రూ.15లక్షలు ఇచ్చి కొనుగోళ్లు చేస్తున్నారన్నారు. రేవంత్‌రెడ్డి పోతిరెడ్డిపల్లి గ్రామానికి కనీసం బీటి రోడ్డుకూడా మంజూరు చేయించలేక పోయా రన్నారు. నియోజకవర్గ ప్రజలు గమనించి రేవంత్‌రెడ్డి గ్రామాలకు వస్తే తరమికొట్టాలన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో ప్రతిగ్రామాన్ని అభివృద్ధి చేశానన్నారు. నేడు గ్రామాల్లో వీధిలైట్లు అద్భుతంగా ఉన్నాయని వాటి కింద మహిళలు బతుకమ్మ సంబురాలు నిర్వహించుకుటున్నారన్నారు. 24గంటల కరెంట్ బీఆర్‌ఎస్ ప్రభుత్వం అందిస్తోందన్నారు. కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారెంటీలను ముందు అమాలు చేయాలని, తర్వత తెలం గాణ ప్రజలకు 6గ్యారింటీల గురించి వివరించాలన్నారు. 50ఏండ్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్ చేయాని అభివృద్ధి ఇప్పుడు చేసి చూపిస్తామంటే ప్రజలు ఎట్లా నమ్ముత రన్నారు. రేవంత్‌రెడ్డి ఎమ్మెల్యే సీట్లు అమ్ముకొని డబ్బులు సంపాదించి కొడంగల్‌లో లీడర్లను కొనుగొలు చేస్తున రన్నారు. అంతకు ముందు ఎమ్మెల్యే గ్రామాల్లో పర్య టించి గ్రామ ప్రజలతో ముచ్చటించారు. దుర్గమాత కు ప్రత్యేక పూజాలు చేశారు. కార్యక్రమంలో ఎన్‌ఆర్‌ఈజీఏస్ స్టేట్ డైరక్టర్ నాగులపల్లి ప్రతాప్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మ్యకల శిరీషా, జెడ్పీటీసీ ప్రకాశ్‌రెడ్డి, రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు హన్మంతురెడ్డి, బీఆర్‌ఎస్ మం డల అధ్యక్షుడు మ్యకల రాజేశ్, కౌన్సిలర్లు బాలేశ్, బందెప్ప, బీఆర్‌ఏస్ నాయకలు రాజశేఖర్ రెడ్డి, సాయిలు, శంకరయ్య, కృష్ణ, రస్నం బాలరాజ్, హన్మంతు, గంగి రెడ్డి, వెంకట్‌నర్సింహులు, వెంట్రాములు తదితరలు పాల్గొన్నారు.



పోతిరెడ్డి పల్లిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి

## తెలంగాణ సంస్కృతి చాటే బతుకమ్మ

● జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ గౌని సురేఖారెడ్డి



బతుకమ్మలతో జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ సురేఖారెడ్డి

మరికల్, అక్టోబర్ 22: బతుకమ్మ పండుగద్వారా తెలంగాణ సంస్కృతి ఇతర రాష్ట్రలకు తెలుస్తున్నదని జెడ్పీవైస్ చైర్‌పర్సన్ గౌని సురేఖారెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో బతుకమ్మ ఉత్సవాల్లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాడిన తర్వాత బతుకమ్మ పండుగను రాష్ట్ర పండుగగా నిర్వహిస్తున్నామని తెలిపారు. తీరొక్క పూలతో బతుకమ్మలను అలంకరించి బొడ్డెమ్మలు వేస్తూ ఈ పండుగను జరుపుకొంటామని అన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తిరుపతయ్య, యుత్ అధ్యక్షుడు గొల్లరాజేశ్‌యాదవ్, ఉప సర్పంచ్ శివకుమార్, సీనియర్ నాయకులు రాజవర్ధన్‌రెడ్డి, హన్మిరెడ్డి, రామస్వామి, కమల్, విజయ్, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

## భద్రకాళీగా అమ్మవారు

దామరగిద్ద, అక్టోబర్ 22: మండల కేంద్రంలోని వాసబీ కన్యకాపరమేశ్వరి, భవానీమాత ఆలయాల్లో అమ్మవారు ఆదివారం భద్రకాళీ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. వైశ్యసంఘం మండల శాఖ అధ్వర్యంలో వ్యాపారులను సన్మానించారు. కార్యక్రమంలో మండల వైశ్యసంఘం మహిళా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న నవరాత్రోత్సవాలు

నారాయణపేట రూరల్, అక్టోబర్ 22:పేట మండలంలోని సింగారం గ్రామం శ్రీగిరి పీఠంపై కొలువైన భవానీమాత ఆలయంలో శరన్నవరాత్రోత్సవాలు కొనసాగుతున్నాయి. ఆదివారం అమ్మవారు దుర్గాదేవిగా దర్శనమిచ్చింది. కోట కొండలోని కన్యకాపరమేశ్వరి ఆలయంలో అమ్మవారు దుర్గాదేవిగా దర్శనమిచ్చారు. అలాగే జాజాపూర్ గ్రామంలోని కాట్రెగెరి,అవుసలిగేరిలోని గజలమ్మగుడి వద్ద దుర్గామాతకు భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.

## ఈవీఎం గోదాంకు గట్టి భద్రత

● అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్

మక్తల్ అర్బన్, అక్టోబర్ 22: ఈవీఎం గోదాంకు గట్టి భద్రత చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్ అధికారులకు సూచించారు. పట్టణంలోని జూనియర్‌కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్‌రూంను ఆయన ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శాసనసభ ఎన్నికల నిర్వహణ కోసం కటుదిట్టమైన భద్రత మధ్య ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను జిల్లా కేంద్రంలోని ఈవీఎం గోదాం నుంచి మక్తల్ నియోజకవర్గ కేంద్రాలకు శనివారం తరలించి రాజకీయ పార్టీ ప్రతినిధుల సమక్షంలో స్ట్రాంగ్ రూంలో భద్రపరిచినట్లు తెలిపారు. స్ట్రాంగ్‌రూంకు గట్టి భద్రత ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.

## న్యాయవిజ్ఞాన సదస్సు

నారాయణపేటరూరల్, అక్టోబర్ 22: మండలంలోని భైరంకొండ గ్రామంలో ఆదివారం లీగల్ సర్వీస్ అథార్టీ ఆధ్వర్యంలో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సెలర్ లక్ష్మీపతిగౌడ్ ప్రజలకు వారి హక్కుల గురించి, న్యాయసేవ సంస్థపై అవగహన కల్పించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ కౌన్సెలల్ నాగేశ్వరి, న్యాయవాదులు కృష్ణగౌడ్, భీంరెడ్డి, పారా లీగల్ వలంటీర్లు ఆశప్ప, బాలరాజ్, సర్పంచ్ నర్సింహులు పాల్గొన్నారు.

## ఐక్యతతో ముందుకు సాగాలి

ఊట్కూర్, అక్టోబర్ 22: మున్నూరు కాపులు ఐక్యతతో ముందుకు సాగాలని సంఘం నాయకులు గరిడి నింగిరెడ్డి, ఎల్కోటి జనార్ధన్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలకేంద్రంలో మున్నూరుకాపు సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్నూరు కాపు బిడ్డలు ఉన్నత చదువులు చదివి సమాజ సేవలో భాగస్వాములు కావాలన్నారు. ఆర్థికంగా వెనుకబాటుకు గురైన కుటుంబాల్లో పిల్లల చదువు, వైద్య ఖర్చులకు ప్రత్యేక నిధిని సమకూరుస్తామని తెలిపారు. అనంతరం కమిటీని ఎన్నికున్నారు. పట్టణ గౌరవ అధ్యక్షుడిగా గరిడి నింగిరెడ్డి, అధ్యక్షుడిగా మొట్కూర్ ప్రతాప్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా సుధాకర్‌రెడ్డి, కోరం వెంకట్‌రెడ్డి, సీ. మోహన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కోరం హర్షవర్ధన్‌రెడ్డి, కోశాధికారిగా దొడ్డి శ్రీనివాస్‌లతో పలువురిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో పీఏసీసీఎస్ చైర్మన్ బాల్‌రెడ్డి, వై. నారాయణరెడ్డి, జి. జనార్ధన్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, నర్సింహారెడ్డి,పాల్గొన్నారు.

## బలహీన వర్గాలకు లబ్ధి చేకూర్చేలా మ్యానిఫెస్టో

● ఎమ్మెల్యే సతీమణి స్వాతిరెడ్డి

నారాయణపేట, అక్టోబర్ 22: ముఖ్యమంత్రి కేసీఆర్ బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టో బడుగు బలహీన వర్గా లకు లబ్ధి చేకూర్చేలా ఉందని పేట ఎమ్మెల్యే ఎస్. రాజేందర్‌రెడ్డి సతీమణి స్వాతిరెడ్డి అన్నారు. ఆది వారం పట్టణంలోని 7వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ ప్రభు త్వం చేపట్టిన సంక్షేమ పథకాలను వివరించారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు చెప్పే మాయమాటలను ప్రజలు నమ్మరాదన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఇంటింటికి సంక్షేమ పథకాలను అందించిందన్నారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలో ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి పట్టణంలోని ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టారని, మరింత అభివృద్ధి జరగాలంటే బీఆర్‌ఎస్‌ను మరోసారి ఆదరించాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ అనసూయ, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ జ్యోతి, కౌన్సిలర్లు రాజేశ్వరీ, మేఘ, మాజీ కౌన్సిలర్ విజయలక్ష్మీ, నారా యణమ్మ, మాజీ మార్కెట్ కమిటీ వైస్‌చైర్మెన్ జగదీశ్, నాయకులు బుల్లెట్ రాజు తదితరులు పాల్గొన్నారు.



పేట పట్టణంలో ప్రచారం చేస్తున్న స్వాతిరెడ్డి

## టెన్నికాయిట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా శ్రీహరి

మక్తల్‌టౌన్, అక్టోబర్ 22: టెన్నికాయిట్ అసోసియేషన్ పేట జిల్లా కమిటీని మక్తల్ పట్టణంలో ఆదివారం సంఘం గౌరవాధ్యక్షుడు బి.గోపాలం ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా మక్తల్ పట్టాణానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు కావలి శ్రీహరి, ఉపాధ్యక్షులుగా అబ్దుల్ రాహూఫ్, శివశంకర్, రాఘవేంధర్, ప్రధాన కార్యదర్శిగా మాగనూర్ మండల కేంద్రానికి చెందిన డి. దీప, సంయుక్త కార్యదర్శులుగా దామోదర్‌ష షాబుద్దీన్, కోశాధికారిగా డి. రాములను ఎన్నుకున్నారు. అనంతరం జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన శ్రీహరి మాట్లాడుతు జిల్లాలోని ప్రతి పల్లెలో టెన్నికాయిట్ క్రీడా అభివృద్ధి కృషి చేస్తానన్నారు. ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి సహకారంతో మక్తల్ మినీ స్టేడియంలో టెన్నికాయిట్ కోట్ ఏర్పాటు చేసి క్రీడకారులకు మెరుగైన శిక్షణ ఇచ్చి జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించేలా తీర్చిదిద్దుతామన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## భారీ మెజార్టీతో గెలిపించాలి

● బీఆర్‌ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం

నారాయణపేట టౌన్, అక్టోబర్ 22: అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి చెన్నారెడ్డి, సీనియర్ నాయకులు శివరాంరెడ్డి, వెంకట్రాములు, కార్తీక్ అన్నారు. పట్టణంలోని 2, 8, 10, 13, 15, 18 వార్డుల్లో వారు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి చేపట్టిన అభివృద్ధి, బీఆర్‌ఎస్ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను వివరించారు. పట్టణంలో రూ.కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టిన్నట్లు వివరించారు. విద్య, వైద్య రంగాలలో ఎంతో పురోగతి సాధించామన్నారు. మరోసారి ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డికి ఓటు వేసి హ్యాట్రిక్ విజయం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు ప్రతాప్‌రెడ్డి, యాంకి హన్మంత్‌రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

### ప్రజా నేతకు పట్టం కట్టండి

మరికల్, అక్టోబర్ 22: పేట నియోజకవర్గం అభివృద్ధేధ్యేంగా పని చేస్తున్న ప్రజా నేత ఎమ్మెల్యే ఎస్. రాజేందర్ రెడ్డికి మరోసారి పట్టం కట్టాలని బీఆర్‌ఎస్ బీసీసెల్ మండల అధ్యక్షుడు గాదం మల్లేశ్ కోరారు. ఆదివారం రాకొండ గ్రామంలో ఇంటింటి ప్రచారంనిర్వహించారు. ఈ సందర్భంగా మట్లాడుతూ మరికల్ మండలాభివృద్ధికై నిరంతరం కృషి చేస్తూన్న ఎమ్మెల్యేకు ప్రజలు మరోసారి పట్టం కట్టాలని కోరారు. అలాగే మండలంలోని వెంకటాపూర్, పెద్ద చింతకుంట, మరికల్ గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు రాజేశ్వర్ రెడ్డి, రాజేందర్‌రెడ్డి, నరహరి, మల్లేశ్, మండల యుత్ అధ్యక్షుడు గొల్ల రాజేశ్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

### పనిచేసే నాయకుడి వెంటే ఉందాం..

ధన్వాడ, అక్టోబర్ 22: నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం పని చేస్తున్న ఎమ్మెల్యే ఎస్.రాజేందర్ రెడ్డి వెంటే మనం ఉందామని బీఆర్‌ఎస్ సీనియార్ నాయకులు రాజవర్ధన్ రెడ్డి, మాజీ జజ్పీటీసీ వెంకట్‌రెడ్డి, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు వాహిద్ అన్నారు. ఆదివారం ధన్వాడ మండలం కిష్టాపూర్ గ్రామంలో వారు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోను ప్రతి ఇంటికి తెలిపి ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి అందేలా చుడాలని అన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకం అందని ఇల్లు లేదని వారు అన్నారు. మరో స్సారి ఎమ్మెల్యే ఎస్‌ఆర్ రెడ్డిని భారీ మోజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు సనిల్‌రెడ్డి, గండిబాల్‌రాజ్, ఎంపీటీసీ కడపయ్య, తదితరులు పాల్గొన్నారు.



పేట పట్టణంలో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



మరికల్ మండలంలో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు